జనతా పార్టీకి మద్దతుప్రకటిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా యువకులు,స్వాతంత్ర్యయోధులు— బలహీన వర్గాలకుచెందిన వారు తమ కార్యాలయానికి లేఖలువ్రాస్తున్నారని ఆయన తెలియజేశారు.

సుస్థిరత, క్రమబద్ధమైన ప్రగతి సాధనకు జనతాపార్టీ కృషి — శ్రీ మధులిమాయే వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 10: ప్రజాస్వామిక స్వేచ్ఛా పూరిత విధానం పరిధిలో సుస్థిరతను, క్రమబద్ధ మైనప్రగతిని సాధించడానికి జనతాపార్టీకృషి చేయగలదని సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే నిన్న ఇక్కడ అన్నారు.

జనతాపార్టీ అతుకుల బొంత పార్టీకాదని ఐక్యసంఘటన కూడా కాదని ఈ పార్టీ విజయవంతమయ్యేట్టు చేయడానికి తాము కృతనిశ్చయంతో వున్నామని శ్రీ లిమాయే పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు. ఎట్టి స్వార్థ త్యాగశీలతతో జనతా పార్టీ కట్టుబడి వుండవలసిందని ఆయన అన్నారు.

నిరసించిన సమయంలో సంప్రదింపులు జరుపు, కాంగ్రెసునుంచి రాజీనామా చేసిన శ్రీ జగజీవన్‌రామ్‌ను ఆయన అభినందించారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక, ఆర్థిక విధానాలను గురించి శ్రీ లిమాయే వ్యాఖ్యానిస్తూ, రిజర్వు బ్యాంకు గవర్నరు లేని ఎంపికను ఉదహరించి, ఇప్పుడు నూనెలు, నూలు పరిశ్రమలు [illegible] నిత్యావసర సరుకులపై ధరలు [illegible] అన్నారు.

మార్చి 16 19 తేదీల్లో సిక్కింలో పోలింగ్

గాంగ్‌టోక్, ఫిబ్రవరి 10: 125000 మంది ఓటర్లు గల సిక్కిం సమీపంలో లోక్‌సభ ఎన్నికలు [illegible] మార్చి 16, 19 తేదీలలో [illegible] జరుగుతాయి. [illegible] కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. [illegible] ప్రకటించారు.

మార్చి 20 [illegible] ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

[illegible] ఓటు [illegible] ఓటర్లు [illegible] ఓటు [illegible] ఓటర్లు [illegible] ఓటు [illegible] ఓటర్లు [

గంటల పంచాంగం

శ్రీ నల నామ సం. మాఘ బ. అష్టమి : 1977వ సం. ఫిబ్రవరి 11 శుక్రవారం శుక్ర: బ. అష్టమి : రా. 8.37, విశాఖ: సా. 5.22, వర్జ్యం: రా 9.09 మొదలు 10.40 వరకు.

1977వ సం. ఫిబ్రవరి 12 శనివారం శని : బ. నవమి: రా 6 36 అనురాధ: సా. 4.02, వర్జ్యం: రా. 9.20 మొదలు 10.51 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938--1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
రవర యప్రియము తనమనంబునకును దా
నొరులకు నవి పేయకునికి
పరాయణము పరమధర్మపథములు కైవల్య
మహాభారతము

శ్రీ నల నామ సం మాఘ బ అష్టమి : శుక్రవారం

భారతకమ్యూనిస్టు పార్టీ ప్రణాళిక

కొన్నిరోజులుగా కాంగ్రెసు వాయకులు తమ వెంటపడుతున్నట్టు, కాంగ్రెసువారు తమ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నటు భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు న్యూఢిల్లీలో పత్రికా విలేఖరులకి చెప్పారు బీహార్ ముఖ్యమంత్రి డాక్టరు జగన్నాథమిశ్రా తమతో మంతనాలకోసం వచ్చినా తమ బీహార్ లో కాంగ్రెసుతో సర్దుబాట్లు చేసుకోమని ఆయన అన్నారు. పంజాబులో కాంగ్రెసు వర్గాలు బహిరంగంగా భారత కమ్యూనిస్టు పార్టీని ఖండిస్తూనే రహస్యంగా ఆ పార్టీ సహాయాన్ని కోరుతున్నారని శ్రీ రాజేశ్వరరావు విలేఖరులకి చెప్పారు తమ పార్టీ ఈరాష్ట్రంలో ఎన్నికలకి స్వతంత్రంగానే పోటీ చేస్తుందని ఆయన అన్నారు ఉత్తర ప్రదేశ్ లో కూడా భారత కమ్యూనిస్టుపార్టీ వేరుగానే పోటీ చేసుందని చెబుతూ శ్రీ రాజేశ్వరరావు దీనికి కారణం ఏమిటో తెలియచేశారు శ్రీ సంజయ్‌గాంధీయొక్క అయిదు అంశాల కార్యక్రమాన్ని అక్కడ ముఖ్యమంత్రి మిగతా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమర్థిస్తున్నారని అయన అన్నారు. పశ్చిమ బెంగాలు, తమిళనాడు, కేరళలో మాత్రం కాంగ్రెసుతో సర్దుబాటులు చేసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి రాజ్యాంగం సహకారం పదవిలేకపోవటానికి శ్రీ రాజేశ్వరరావు విశదీకరించారు కేరళలో అయిక్య సంఘటన కొనసాగాలన్న కోరికని ఆయన వెలిబుచ్చారు. అయితే ఆయన బీహార్, పంజాబు, ఉత్తర ప్రదేశ్ లలో కాంగ్రెస్ పార్టీతో "స్థానిక ఎన్నికల సర్దుబాటు"లకి అవకాశం లేకపోలేదని అన్నారు. శ్రీ జగజీవనరామ్ నాయకత్వం కింద నేపడిపోయిన ప్రజాస్వామ్య కాంగ్రెసుతో కూడా సర్దుబాట్లు జరగవచ్చునని శ్రీ రాజేశ్వరరావు వెల్లడించారు జనతాపార్టీతోపాటు కుదరదని ఆయన అన్నారు. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీతో స్థానికంగా కొన్ని సర్దుబాట్లు వీలవుతాయని శ్రీ రాజేశ్వరరావు అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు చెప్పింది అంతా ఎందరికో బాగా అర్థంకాక పోవచ్చు కాని ఆ పార్టీ, కాంగ్రెసులో శ్రీ సంజయ్ గాంధి వలుకుబడిని వ్యతిరేకిస్తున్నారని మాత్రం స్పష్టం అవుతోంది. ఇక భారత కమ్యూనిస్టుపార్టీ, ఎన్నికల సరళాళిక ప్రజాస్వామ్యం యొక్క రక్షణకి మంచి ప్రాముఖ్యం ఇస్తోంది ఎదురు చూడతగినటుగా సోవియెట్ యూనియన్ తో సోహార్దికి కూడా ప్రాముఖ్యతని ఇస్తోంది 1975 లో అత్యవసర పరిస్థితి విధింపుని బలపరచటం ఎందుకు జరిగిందో ఎన్నికల సరళాళిక తెలుపుతోంది అయితే ఈ విధింపు దుర్వినియోగింపబడటంచేత కమ్యూనిస్టు పార్టీ లో అసంతృప్తి కలిగినట్టు వివరింపబడుతోంది శ్రీ రాజేశ్వరరావు తమ సమావేశంలో వివరించినట్లే ఆయన పార్టీ ఎన్నికల సరళాళిక వ్యక్తిగతమైన అధికారాన్ని నిరసిస్తోంది దేశంలో పార్టీలు అన్నీ ఇంచుమించు ఒకే రకమైన లక్ష్యానికి ప్రాముఖ్యతని ఇస్తున్నాయని అంటే అతిశయోక్తి కాదు కొందరు ఇతర పత్రికల నాయకులు ప్రధాన మంత్రి విషయములో ఎటువంటి ఆదోళన కనపరచకున్నారో అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ వారు కూడా మరొకరి విషయములో ఆందోళన వ్యక్తపరుస్తున్నారని అనిపిస్తోంది

ఎన్నికలలో పోటీపట్ల శ్రీ సంజీవరెడ్డి అనాసక్తి

అనంతపురం, ఫిబ్రవరి 10: శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 5 సాయంత్రం ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూలోక్‌సభకు పోటీ చేయాలన్న ప్రత్యేక ఆసక్తి తమకేమీ లేదన్నారు. అంతకంటే ముఖ్యము రాష్ట్ర మంతటా పర్యటించి, జనతాపార్టీ అభ్యర్థుల విజయాన్ని సాధించడమే తన లక్ష్యమన్నారు. వ్యక్తికంటే పార్టీ ముఖ్యమని తెలిపారు. అభ్యర్థులను కూడా మంచి వారికి ఎన్నిక చేయడానికి శాయశక్తులా కృషి చేయడం తమ కర్తవ్యమన్నారు. సమావేశమునకు చాలా మంది హాజరయారు. వచ్చిన వారందరు శ్రీ రెడ్డిని అనంతపురం అభ్యర్థిత్వం తప్పక చేసుకొనవలసిందిగా కోరారు.

శ్రీ జగ్జీవన్‌రాం ప్రారంభించిన ప్రజాతంత్ర కాంగ్రెస్ పార్టీ, ఈ రాష్ట్రములో కొందరు అభ్యర్థులకు అవకాశమివ్వమని కోరితే ఆ పార్టీతో కూడా ఎన్నికల పొత్తుకు స్వాగతం చెప్పగలమన్నారు.

యిప్పటి గడ్డు పరిస్థితిలో లుప్తుడిపుడే పైకి వస్తుంది అనేకమంది బయటికి వచ్చిన అందర్లుగా పెద్దూరుల కులాల, గిరిజన అభ్యర్థులు సీట్లకు తగిన అభ్యర్థులను ఎన్నుకోవడం పెద్ద సమస్యయని, అర్థబలం, అంగబలం సమకూర్చడానికి ప్రయత్నాలు చేయవలసి యుంటుందని, రాష్ట్రంలో అన్ని సీట్లకు అభ్యర్థులను నిర్ణయించి విజయం సాధించగలమనే విశ్వాసం తమకు ప్రోత్సాహం చుచుచున్నదని కూడా చెప్పారు.

ఈ జిల్లాలో జనతాపార్టీ కార్యక్రమము గురించి, పార్టీ వర్కర్లను గురించి చర్చించి, వచ్చిన పెద్దలందరు కమిటీలను కూడా చేశారు. విద్యార్థులు, గ్రామ ప్రముఖులు, యితర తాలూకాల నుండి వచ్చిన స్వచ్ఛందసేవా కర్తలు, అడ్వకేట్లు మున్నగు వారు సుమారు వేయిమంది హాజరైనారు. (స్వ.వి)



మాడూరి సమస్య

(ఈక్రింది మా ఊరి సమస్యలువంటివి వారందరికీ ఒక నెలలోజులలోపలు ఆంధ్ర పత్రిక సంస్థతాము. సౌకర్యాన్నిబట్టి విజయవాడ, హైదరాబాదు ఎడిషన్లలో ఏదో ఒకటి సంపగలము.)

అయినపూరు కొరత

800 జనాభాకల మా ఊరికి సరుగుదొడ్లు లేక ఆడవారికి ఇబ్బందిగా ఉంది. వానాకాలంలో అందరికీ కష్టం.

పి. పానుమంతరావు, వెంకట నారాయణ కువారుడు, అయినపూడి పోస్టు, వయా మేడూరు (కృష్ణా)

ఖాదర్‌పేట కొరత

మా ఊరికి ఉన్నత పాఠశాల ఉంది. పబ్లిక్ గ్రంథాలయం లేదు.

బి. శంకరరెడ్డి, బి. వెంకటరెడ్డి కుమారుడు, ఖాదర్‌పేట, గుత్తితాలూకా, (అనంతపురం)

బడిభవనం సమస్య

భత్రకాగొల్లు బడి భవనం చిడిపోయింది. కాని దానిని బాగు చేయుంచ లేదు.

ఎస్. నాగరాజారావు, భత్రకాగొల్లు, వయా అల్లూరు, (నెల్లూరు)

టూరిజం - దక్షిణ మధ్య రైల్వే

మన రాష్ట్రంలో టూరిజం మాటమేమో గాని, సెంట్రల్ టూరిజంశాఖ దేశంలో వున్న చారిత్రక ప్రదేశాల్ని, పుణ్యస్థలాల్ని కళా సంపదలతో తులతూగే విహార స్థలాల్ని చూడమని, ఎన్నో రకాల ప్రచారాన్ని చేస్తోంది.

అంతేగాక విదేశయాత్రీకుల సౌకర్యం కోసం అనువుగా హోటళ్ళు, విలాస కేంద్రాలు ఎన్నో ఏర్పరిచింది.

ఐతేనేం— ఆ ప్రచారానికి తగినట్లుగా రైల్వేశాఖ తోడ్పాటు కనిపించడంలేదు.

కేంద్ర ప్రభుత్వం — టూరిజం వ్యాప్తికి ప్రజల్లో చేస్తున్న ప్రచారానికి ఏ మాత్రం తీసిపోకుండా భారత దేశంలో వున్న సుమారు రెండువేల ట్రావెల్ యాత్రాసంస్థల అర్హనైజర్లు తమభుక్తి కోసం లాభం కోసం పుణ్యస్థలాలకు చారిత్రక ప్రదేశాలకు రైలుబండ్ల ద్వారా, బస్సుల ద్వారా యాత్రికులను తీసుకువెళ్లి ఆయా ప్రదేశాలు చూపించడం జరుగుతోంది.

ఒక విధంగా యాత్రాబండ్ల అర్హనైజర్లే ఆయా క్షేత్రాల గురించి, స్థలాల గురించి వివరాలు కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తూ, టూరిజం వ్యాప్తికిన్కృషి చేస్తున్నారని చెప్పాచ్చు.

యాత్రీకులను బుక్ చేసుకునేందుకు మారుమూలల్లో ఉన్న పల్లెటూర్లకు కరపత్రాలు పంపి— వెళ్లి, వాటి గొప్పతనాల్ని వివరించి చెప్పి — యాత్రీకుల్ని బుక్‌చేసి, తమ వెంట బస్సుల్లోనో—రైల్వే వారిచ్చే కంపార్టుమెంట్ల ద్వారానో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ, తీసుకువెళ్లి చూపించడం కద్దు.

ఈ యాత్రా అర్హనైజర్లు కష్టనష్టాల్కోర్చి దేశంకాని దేశంలో యాత్రికులను తీసుకు వెళ్లి చూపించే సందర్భంలో టూరిజంశాఖ నుంచిగాని— యాత్రా బండ్లు తీసుకు వెళ్లినపుడు రైల్వే స్టేషన్లలో వున్న పోలీసు డిపార్టుమెంట్ అధికారులవల్లగాని, ఏ మాత్రపు సహాయ, సహకారాలు ఏళ్లకు లభించడం లేదు.

టూరిజంశాఖ— ఈ యాత్రాబండ్ల అర్హనైజర్ల ద్వారా వచ్చే యాత్రీకులకు ఆయా సన్నివేశాలలోను, రవిలర ఏర్పాట్లకోసం తగిన బహుమానాలు ఇస్తూ జనుల్ని ఏర్పరచి తోడుపడటం చాలా అవసరం.

ఆ విధంగా ప్రతి రాష్ట్రంలో ఉన్న టూరిజం మంత్రిత్వశాఖకు భారత ప్రభుత్వం తన అదేశం పంపి తోడ్పడేట్లు చేస్తే మనదేశంలో వున్న కోట్లాది ప్రజలు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకునేందుకు, ఇంకా — ఎక్కువ సంఖ్యలో యాత్రలకు వచ్చే అవకాశముంది.

అంతేగాక— ఆంధ్రప్రదేశ్‌లో వున్న సుమారు 2 వందలమంది యాత్రాసంస్థల అర్హనైజర్లతమకు ప్రత్యేక రైల్వేమండలం పదిసంవత్సరాల క్రితం ఏర్పడినప్పటికీ, ఈ రైల్వే మండలం తాము కోరుకునే ప్రయాణికుల భోగీలను ఇవ్వడం లేదని తమ బాధను వెల్లడిస్తున్నారు.

యాత్రా అర్హనైజర్ల విషయం అలా ఉంచి కనీసం టూరిజం అభివృద్ధిగురించన్నా మన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గారు దాదాపు 10 సంవత్సరాల కింద ఏర్పడిన ఈ జోన్‌కు ఆ నాడు సెంట్రల్ రైల్వేనించి సదరన్ రైల్వేనించి వచ్చిన మొత్తం (సి.టి.ఎస్) టూరిస్టుకార్లు 8లో— ఒకటి ఖండం కాబడి, ఇంకొకటి రిపేరు చేయలేని స్థితిలో వుంచుకుని ఆరు టూరిస్టుకంపార్టుమెంట్లతో—ఈజోన్‌లో ఉన్న సుమారు 50—60 యాత్రా సర్వీసుల వారికి పై బండ్లను సర్దుబాటు చేయలేక, 80 సీట్లుగల మామూలు (జి.ఎస్) భోగీలను అలాట్ చేస్తూ వారు బండ్లను నడపలేని స్థితిలో టూర్ కాన్సిల్ చేసుకుంటున్న పరిస్థితిని కలిపించి టూరిజం శాఖకు తెలికుండానే ప్రతిబంధకాన్ని కలిగిస్తున్నారు.

దక్షిణ రైల్వేకు ఒక దశాబ్ది గడిచిన సందర్భంలో—అది సాధించిన విజయాలు, ప్రయాణీకులకు అది చేసిన సౌకర్యాలు, ఈ జోన్ ఏర్పడిన మొదట్లో పదికోట్ల మంది ప్రయాణీకులు కాగా, ఆ సంఖ్య ఈ నాడు 14 కోట్లకు పెరిగిందని, అది నడిపే 396 ప్రయాణీకుల రైళ్లలో 76 మెయిల్ ఎక్స్‌ప్రెస్ బండ్లు ఉన్నాయని ఇంతకు ముందు 'ఇండియా జనరల్' మేనేజరుగారు రాశారు.

అలానే దక్షిణ రైల్వే రాబడి 58కోట్ల రూపాయల నించి 180 కోట్ల రూపాయలకు పెరిగిందని జనరల్ మేనేజరు తన్నీరు, ఈ జోన్‌కు ఇంకా ప్రయాణికుల నిమిత్తం టు—టైర్, త్రి—టైర్ స్లీపర్ కోచ్‌లు అదనంగా కావాలని, అలానే ప్రతి సంవత్సరం యాత్రాబండ్లు నడిపే, యాత్రాసంస్థలఅర్హనైజర్లు, మామూలు (జి.ఎస్) భోగీలలో 80 మందిని బుక్ చేయలేక చివరి సమయంలో వారుప్రోగ్రాం కాన్సిల్ చేసుకోనీకుండా, 36 మందితో సుఖవంతంగా ప్రయాణం చేసేందుకు వీలయిన (సి. టి. ఎస్) టూరిస్టు కంపార్టుమెంట్లు ఇప్పుడున్న 6 భోగీలతోపాటు, కనీసం ఇంకా 15 (సి.టి. ఎస్) టూరిస్టు భోగీల అవసరం ఎంతైనా ఉందని ఈ బండ్లు చాలడంలేదని రైల్వే బోర్డుకు వ్రాసి ఆ మేరకు కంపార్టుమెంట్లను పెంచే ప్రయత్నం చేయడం చాలా ముఖ్యం.

ఈ విషయంలో నూతనంగా టూరిజం శాఖకు మంత్రిగా వచ్చిన గౌ. శ్రీ కొత్త రఘురామయ్యగారు, ఆం.ప్ర. ముఖ్యమంత్రిగారైన గౌ. శ్రీజలగం వెంగళరావుగారు కేంద్రంలో వున్న తెలుగు మంత్రులు, పార్లమెంట్ సభ్యులు ఒక దశాబ్దం కింద ఈ జోన్ ఏర్పడినపుడు ఎన్ని టూరిస్టు (సి. టి.ఎస్) కంపార్టుమెంట్లు ఉన్నాయో, ఆ కంపార్టుమెంట్లలో ఇంకా 2 తక్కువైతే, ఎందుకని ఈ జోన్‌వట్ల రైల్వేబోర్డు అశ్రద్ధ వహిస్తుందో విచారించి, ఇప్పుడున్నకంపార్టుమెంట్లకులోడు ఇంకా కనీసం 15 టూరిస్టు (సి టి.ఎస్) భోగీలు, టు—టైర్, త్రి— టైర్ స్లీపర్ కోచ్‌లు, 1వత— 2వత. కలిసున్న కోచ్‌లు వచ్చే ప్రయత్నం గట్టిగాచేస్తేనే, ఈ జోన్ కూడా టూరిజం శాఖకు దోహదం చేస్తూ ముందుకు పోతుందని మనం ఆశించవచ్చు.

- జి. శంకరం

బహుమతి పొందిన గాయకుడు

మదరాసులో 'కళాసాగర్' నిర్వహించిన మరొక ముఖ్య ప్రదర్శనం 'సంగీత నిధి' పరి' 8—1—1977 న జరిగిన లయా

సంగీత విభావరిలో గాయకులు సాంబశివరావు, జగన్‌మోహన్, ఉపేంద్ర, కుమారి సావిత్రి పాల్గొన్నారు. వీరి పాటలకు ప్రేక్షకుల ఆనందామోదాలు లభించాయి.

ప్రముఖ నటకులు రావి కొండలరావు గారి వ్యాఖ్యానం అనాటి సభకు ప్రత్యేక శోభను చేకూర్చింది.

సాంబశివరావు పాడిన "జగమేమాయా" పాటకు ముగ్ధులైన అనిపెట్టి చైతన్య స్వామిగారు నూటపదహార్లు బహుమతిగా అందచేశారు. జగన్‌మోహన్...సావిత్రి కలిసి పాడిన 'పియాతో' పాటను మెచ్చి, శ్రీ లియాఖత్‌ఖాన్ నూట పదహార్లు ప్రకటించారు.

అనాటి విభావరికి అధ్యక్షుడు డాక్టర్ ముద్దు కృష్ణారెడ్డి ఆశీర్వాక్కులుపలికారు. రావికొండలరావుగారిని శాలువతో, గాయకులకు పూలమాలలతో సత్కరించారు.

- శ్రీనివాస్

చిత్రవిచిత్రం

లేఖలు

యందు ఆసక్తి ఎక్కువ. భారతీయ జనసంఘమువంటి ఇతర పార్టీలలో కొంత మంది లేరనికాదు. పై కారణములవల్ల కాంగ్రెసును సమర్థించుతారు.

పొన్నూరి ఆదినారాయణ, ఈతముక్కల, ప్రకాశంజిల్లా.

రేడియోలో ప్రచారం

ఆర్యా ! ఎన్నికలయ్యేవరకు రేడియోలలో అత్యవసర పరిస్థితికి సంబంధించిన నాటికలు, గేయాలు, వ్యాఖ్యలు ప్రసారం చేయటం ద్వారాను, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త కొత్త పథకాలు, శంకుస్థాపనలు చేయటం ద్వారాను ప్రచారం చేయటం మానివేయాలి !

వి. ఎస్. రేమరాజు, సత్యనారాయణస్వామి గుడివద్ద, గాంధిసగరం, విజయవాడ—3.

శాంటియాగో కారిల్లో వ్యాఖ్య

ఆర్యా ! మీ సంపాదకీయం శాంటియాగో కారిల్లో వ్యాఖ్య చాలా బాగుంది. మనదేశ కమ్యూనిస్టులు యూరోలో కమ్యూనిజం అంటే తెలుసుకుంటే మంచిది. మనదేశ కమ్యూనిస్టులు క్విట్ ఇండియా మూవ్‌మెంట్‌లో బ్రిటీషు వారిని బలపరచి, 1962 లో చైనా దురాక్రమణను బలపరచి వారి నిజస్వరూపము చూపించారు. నేడు వీరు కాంగ్రెస్‌ను చీల్చుటలో నిమగ్నులైయున్నారు. వీరిలో ఒకవర్గము మతతత్వ వాదులతో చేతులు కలిపి, వీరిలో ఇంకొక వర్గమైన నక్సలైట్లను మనము మర్చిపోలేము. ముస్లిములకు ఉద్యోగాలలో కోటా ఇవ్వాలని, కమ్యూనిస్టు నాయకులు శ్రీ రాజేశ్వరరావు ప్రకటించటం, దేశ విభజనకు ముందున్నపరిస్థితులు గుర్తుకు వస్తున్నది. సంజయ్‌గాంధియొక్క 5 అంశాల కార్యక్రమమును విమర్శించటం దేశ ద్రోహం. 1959 సెప్టెంబర్ 10 న వెంగళ్ అప్పటి కాంగ్రెస్ ప్రసిడెంట్ శ్రీమతి ఇందిరా గాంధి కమ్యూనిస్టులను జయచంద్రునిగా, విదేశ ఏజంట్లుగా వర్ణించటం సబబే.

జె. బి. జి. సుందర్రావు, మోటుపల్లి వీధి, రైలుపేట, గుంటూరు.

మంత్రి శ్రీ కె రఘురామయ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య, 13 ఉదయం విమానంలో హైదరాబాద్ వెడతారు. సాయంత్రంకు విజయవాడవెడతారు

మరురోజు ఉదయం మంగళగిరి వెడతారు. కొద్దిసేపు తరువాత గుంటూరు వెడతారు.

—:o:—

చిత్తూరునుంచి చెంగల్రాయనాయుడు పోటీ

తిరుపతి, ఫిబ్రవరి 10 : ప్రజాస్వామ్య కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా తాను చిత్తూరు నియోజకవర్గం నుంచి లోకసభకు పోటీచేస్తున్నట్లు శ్రీ ఎస్. పి. చంగల్రాయనాయుడు నేడిక్కడ తెలిపారు.

తనయన శ్రీ మద్దినే కాంగ్రెసు పార్టికి రాజీనామాచేసి 'జగజీవన్‌రాం నాయకత్వాన ఏర్పడిన ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరారు. [స్వ. వి]

—:o:—

కృష్ణా జిల్లా జనతా పార్టీ

విజయవాడ, ఫిబ్రవరి 10 : డా. ఎం. డి రామారావు అధ్యక్షులుగా కృష్ణా జిల్లా జనతా పార్టీ కార్యవర్గం నిన్న గుడివాడలో సమ్మేళనం ఏర్పాటు చేయబడింది.

సమ్మేళనానికి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు అధ్యక్షత వహించారు. శ్రీ రెడ్డినేటి విశ్వనాథం ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు సుంకరి సత్యనారాయణ, తుమ్మల చౌదరి, వడ్డె శోభనాద్రిరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు మాట్లాడుతూ కృష్ణా జిల్లా జనతా పార్టీ కార్యవర్గం నిన్న గుడివాడలో సమ్మేళనం ఏర్పాటు చేయబడింది.

సమ్మేళనానికి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు అధ్యక్షత వహించారు. శ్రీ రెడ్డినేటి విశ్వనాథం ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు సుంకరి సత్యనారాయణ, తుమ్మల చౌదరి, వడ్డె శోభనాద్రిరావు ప్రభృతులు ప్రసంగించారు.

జిల్లాశాఖకు ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఆలపాటి లక్ష్మయ్య, బొగాది వెంకటేశ్వరరావు, కొనకళ్ల గిరిజాపతి, డా. ప్రకాశపంతుల శకుంతల నియుక్తులైనారు. వర్కింగ్ కార్యదర్శిగా శ్రీ ఎ. వి. శర్మ, కార్యదర్శులుగా శ్రీయుతులు వడ్డె పంచదేవరావు, ముప్పాళ్ల లక్ష్మణస్వామి కాకాని పూర్ణచంద్రరావుగార్లు కోశాధికారిగా డా. రావెళ్ల సీతారామస్వామి యుక్తులైనారు.

కృష్ణా జిల్లాలోని రెండు లోకసభ స్థానాలకు పోటీ చేయాలని జనతాపార్టీ నిర్ణయించింది.

దినఫలం

11—2 77 శుక్రవారం

శక సం 1898 మాఘ మాసం 22

* మేషం : మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది.
* వృషభం : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. కుటుంబ సంతోషం అభిస్తుంది.
* మిథునం : వృత్తిలో పాటివారిపోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి.
* కర్కాటకం : వ్యాపారంలో అదాయం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.
* సింహం : మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.
* కన్య : ఆధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.
* తుల : మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.
* వృశ్చికం : మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.
* ధనుస్సు : మీ ప్రయత్నాలకు అటంకాలు వస్తాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.
* మకరం : రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యా నైపుణ్యానికి రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది
* కుంభం : అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాపుల్యాలు బాగుంటాయి. బంధుమిత్రులతో కలుసుకొంటారు.
* మీనం : మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. వినోద కాలక్షేపాలు పాల్గొంటారు.

- మహేష్

సంగ్రహ వార్తలు

పశ్చిమ గోదావరిలో కుటుంబ నియంత్రణ

ఏలూరు, ఫిబ్రవరి 10 : పశ్చిమ గోదావరి జిల్లాలో 31014 కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిపారు. ఈ జిల్లాకు ఈ ఏడాదికి నిర్ణయించిన 30 వేలు లక్ష్యాన్ని అధిగమించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెల్లడించారు. మార్చి నెలాఖరును మరింత అభివృద్ధి సాధించగలమని ఆయన పేర్కొన్నారు. (స్వ.వి.)

శ్రీకాళహస్తి న్యాయవాదుల నిరసన

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 10 : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ హెచ్. ఆర్. ఖన్నాను నియమించని ప్రభుత్వ చర్యను గర్హిస్తూ శ్రీకాళహస్తి న్యాయవాదుల సంఘం నిరసన తీర్మానం చేసింది.

తదుపరి ఒకరోజు కోర్టును బహిష్కరించారు. మధ్యన ప్రదర్శనం జరిపారు.

ప్రకాశం జిల్లా బొందిలి సంఘం

ఒంగోలు, ఫిబ్రవరి 10 : ప్రకాశం జిల్లా బొందిలి సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. జిల్లాలోని అన్ని ప్రాంతములనుండి 200 మంది హాజరయారు.

శ్రీఆర్. జీవన్‌సింగ్ అధ్యక్షులు, శ్రీ బి. నరసింగ్‌ఖాన్, శ్రీ ఎం. బాలాజిసింగ్, శ్రీ బి. బాలాజిసింగ్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. టాకూర్‌సింగ్ ప్రధాన కార్యదర్శి కోశాధికారిగా కార్యవర్గం ఎన్నికయింది.

నర్సారావుపేట భారత్ సేవా సంఘం

నర్సారావుపేట, ఫిబ్రవరి 10 : స్థానిక "భారత సేవా సంఘం" గాంధేయ విధానముల ఆధారంగా పనిచేయుటకై గత ఉగాదిన ఏర్పడిన స్వచ్ఛంద సేవా సంస్థ. ఆంధ్రప్రదేశ్ 'గాంధి స్మారకనిధివారు ప్రవేశపెట్టిన విమోక్ష గాంధి సాహిత్య పరీక్ష పథకాన్ను రాష్ట్రంలోకెల్లా ప్రప్రథమంగా నర్సారావుపేటలో అమలు చేసి, పరీక్షలు జరిపి వాటిలో నెగ్గిన బాల బాలికలలో ప్రథమశ్రేణి పొందిన 7 గురికి గాంధి వర్ధంతి సందర్భముగా జరిగిన సభలో బహుమతులను గుంటూరుజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ యస్వం నర్సిరెడ్డి అందచేశారు. సభకు శ్రీ పి. వి. రమణారెడ్డి అధ్యక్షత వహించారు. కార్యదర్శి ఈదర గోపీచంద్ వందన సమర్పణ చేశారు.

(బాపూజీ) 'మహాత్ముని నిర్యాణం' అను శ్రవ్య రూపకమును శ్రీ ఈదర రామకోటయ్య, శ్రీ రాలిపాటి సుబ్బారావులు వినిపించినారు.

గుంటపల్లిలో తపాలా కార్యాలయం

యలమంచిలి తాలూకా నక్కపల్లి సమితిలోని గుంటపల్లి గ్రామంలో కొత్తగా తపాలా కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు

విశాఖపట్నం తపాలా సూపరింటెండెంట్ శ్రీనూకల లక్ష్మణరావు జిల్లా పౌరసంబంధాల డిప్యూటీ డైరక్టరు శ్రీవి. వర్మరావు సమితి బి.డి.ఓ. శ్రీరాజగోపాలరావు టి.పి.వో. శ్రీవి.ఎస్.ఎస్. రాజు ఆగ్రామాన్ని దర్శించారు.

ఈనెలలో తపాలా కార్యాలయం ప్రారంభం కానుంది.

అవనిగడ్డలో బాలల నాటికల పోటీలు

అవనిగడ్డ, ఫిబ్రవరి10: కృష్ణా జిల్లా దివితాలూకా అవనిగడ్డ గాంధిక్షేత్రంలో గాంధీజీ వర్ధంతి సందర్భంగా దివిసీమ బాలల డ్రామా సంఘం వారి ఆధ్వర్యంలో బాలలకు నాటక వ్యాసరచన పోటీలు నిర్వహించారు

ముఖ్య అతిథిగా విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు పాల్గొన్నారు. శ్రీ గోపరాజు అవధాని అధ్యక్షత వహించారు. బాల డ్రామా సంఘం అధ్యక్షులు శ్రీ మండలి బుద్ధప్రసాద అతిథులకు స్వాగతం చెప్పారు.

డా. అడపాదామకృష్ణారావు ప్రసంగించారు పోటీలలో గెలుపొందిన వారికి మార్కెటింగ్ మంత్రి శ్రీ మహేంద్రనాథు బహుమతుల అందజేశారు.

సంఘ కార్యదర్శి శ్రీ అప్పనపల్లి రాఘవరావు వందన సమర్పణ చేశారు.

అల్లూరులో యువక మండలి వార్షికోత్సవం

అల్లూరు, ఫిబ్రవరి 10 నేతాజీ యువక మండలి ఆయిదవ వార్షికోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది.

ఊరేగింపు జరిపారు జాతీయ పతాకావిష్కరణ జరిపారు శ్రీ కోటేశ్వర రావి రెడ్డి.

డాక్టరు పిడికిటి వెంకటేశ్వరరావు డాక్టరు కె. వెంకటరత్నం కంటి జబ్బుగల రోగుల నూరుమందిని పరీక్షించారు. 40 మంది విద్యార్థులకు వైద్యం చేశారు.

శ్రీ దుగ్గిరాల కాపరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు ఎస్. టి అర్ గుప్తా, సి హెచ్. శంకరరావు కె ప్రసాదరావు, సి. నాగేశ్వరరావు ఆర్. ఏకాంబరం ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ డి. సి బినాకియా ముఖ్య అతిథిగా విచ్చేశారు. పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందచేశారు.

శ్రీ ఎస్. టి. ఆర్. గుప్తా సంఘం వారికి మొమెంటో యిచ్చారు

కార్యదర్శి శ్రీ కోటేరు శేషారెడ్డి వార్షిక సమర్పించారు. శ్రీ టి. రఘురెడ్డి వందన సమర్పణచేసారు.

తిరుపతి నుంచి శ్రీ మునెయ్య పోటీ

చిత్తూరు, ఫిబ్రవరి 10 : తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి తాను ఇండిపెండెంట్‌గా పోటీ చేయదలచినట్లు జిల్లా యువజన సంఘం సభ్యుడు, గాంధి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ కె. మునెయ్య ఒక ప్రకటనలో తెలిపారు

వృత్తికి ఉపకరించే విద్యాబోధన

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 10 విద్యార్థి భవిష్యత్తులో ఏదో ఒక వృత్తిని అవలంబించడానికి వీలుగా పాఠశాలలో వృత్తి విద్యలు, చిత్రలేఖనం సిలబస్ రూపొందించాలని పశ్చిమ గోదావరి జిల్లా అర్బన్ ప్రాథమిక టీచర్స్ ప్రభుత్వాన్ని కోరారు

సమావేశానికి శ్రీ జి. సి మహాదయ్య అధ్యక్షత వహించారు. శాఖ మండలి సభ్యులు శ్రీ డి. శివరామరాజు సభను ప్రారంభించారు.

శ్రీయుతులు వోరి రామశర్మ పిల్లనుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు శ్రీ

రాష్ట్రానికి స్వయం నిర్ణయ అధికారం

— డి. ఎం. కె. ఎన్నికల ప్రణాళిక

మద్రాసు, ఫిబ్రవరి 10 : రాష్ట్ర స్వయం నిర్ణయాధికారం కావాలని ద్రవిడమున్నేత్ర కజగం తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది. ఇది జాతీ స్వతంత్ర విధానం కాని, నెహ్రూటు దారిలో కాని కాదని, స్పష్టంచేశారు.

ఎమిళ భాషలో 11 పుటలు గల ఈ ఎన్నికల ప్రణాళికను నెడుమల వేణ్మా రాష్ట్రీయ విస్తృత అధికారాలు కావాల్సిన్నారు. గొప్ప కేవలం రాష్ట్రం అధికారాలు తగ్గించడమే కాదు. పౌర హక్కులు కూడా లేకుండా చేశారన్నారు.

ప్రజాస్వామ్యమూ నియంతృత్వమూ ఎన్నికల ద్వారా ప్రజలు తెల్పుకోవలసి వుంటుంది.

రాజ్యాంగం 42వ సవరణ వల్ల, ప్రస్తుత పరిస్థితిని చక్కదిద్దేవారికి పెత్తనాలే ఎన్నికల్లో యీ అవకాశం వినియోగించుకోవాలన్నారు.

ఒత్తిడిన పరిస్థితిని వివరించేందుకు మొట్టమొదట డి. ఎం. కె. లాగి తెలిపారు. దానిని ఉపసంహరించాలని, మిసా తీవ్ర అరెస్టు అణచివేతని నిలుపుల నేయాలని ఎత్రికల స్వతంత్ర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు.

తాను సాధించిన విశిష్ట అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

20 సూత్రాల కార్యక్రమం అనుసరిస్తు, అయిదు సూత్రాల కార్యక్రమం అనుసరిస్తు డి. ఎం. కె. కృషి చేసిందన్నారు.

రాష్ట్రపతి పాలన కాలంలో తమిళనాడు ప్రజలు యిబ్బందులుపడ్డారన్నారు. ధరలు నిలకడగా లేవని, ఆహారోత్పత్తి తగ్గిందని చెప్పారు.

పరిపాలనా వ్యవస్థలో రాజకీయ ప్రవేశం ఏర్పడిందన్నారు.

ఈ పరిస్థితి మారుస్తే చేయడం డి.ఎం.కె. విధి అని అన్నారు.

—:o:—

కేరళకాంగ్రెస్ ప్రస్తుత ఎం. ఎల్. ఏ. లు తిరిగి పోటీ

అలెప్పీ, ఫిబ్రవరి 10: కేరళ శాసనసభలో గల మొత్తం లోక్సభ సభ్యులు, శాసనసభకు జరగనున్న ఎన్నికలలో తమ తమ నియోజకవర్గాల నుంచి తిరిగి పోటీ చేస్తారని పార్టీ అధ్యక్షుడు శ్రీ జాన్ జాకబ్ (ఎం. ఎల్. ఏ.) మీడియా సారథులతో ఒక్కడ తెలియజేశారు.

ఇతర కేరళ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను పార్టీ ఉన్నత స్థాయి సంఘం రూపొందిస్తుందని ఆయన చెప్పారు.

కేరళ నుంచి ఏకగ్రీవంగా ఫంట్ అభ్యర్థుల నిర్ణయం

త్రివేంద్రం, ఫిబ్రవరి 10: కేరళ నుంచి లోకసభకు గల 20 స్థానాలకు, సమాజ వాదీ స్థానాలు మినహా మిగతా అన్నిటిలో సంయుక్త ప్రజాస్వామ్య సంఘటనకు చెందిన అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఎన్నికల అధికారి ఒకరు ఈ విషయం ప్రకటించారు.

11 స్థానాలు కాంగ్రెస్ నాయకత్వం లోని విశాల ప్రజాస్వామ్యవాదుల కూటమి స్థానాలు కేరళ కాంగ్రెస్, ముస్లిం లీగ్ చెరి రెండేసి, ఒక్కొక్కటి ఆర్. యస్. పి. మరియు యస్. యస్. పి. ఎన్నికలు పోటీ చేస్తాయని కేరళ సి. పి. ఐ. అధ్యక్షుడు శ్రీ అంటోనీ నేడు రాష్ట్ర లంగరంగ్ వ్యవహారాల మంత్రి శ్రీ కరుణాకరన్‌తో కలసి తెలిపారు. మిగతా 9 స్థానాలు సి. పి. ఐ. పోటీ చేస్తుందని వారు తెలిపారు.

1977 ఎన్నికలలో 116 మంది పోటీ చేశారు. వీరిలో 1967 ఎన్నికలలో 99 మంది పోటీ చేసారు. వీరిలో 17 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. వీరిలో 1972 లోక్సభ ఎన్నికలలో శ్రీ నాయర్ మరియు ఒక నిర్దేశిత స్థానం నుంచి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేశారు. ఆ అభ్యర్థి అయిన తిరు నిర్మాణ ప్రాంతంలోని తోట్టపల్లి మార్కు గ్రామం. 1975లో అయన ఇక్కడినుంచి కాంగ్రెస్ తరపున పోటీచేశారు కాని మరో నాయకుడు ఓడించారు. 1971 లోకసభ ఎన్నికలలో శ్రీ మెనోన్ సి. పి. ఐ. అభ్యర్థి పై ఓడిపోయారు.

1971 లోకసభ ఎన్నికలలో శ్రీ మెనోన్ దేశమంతా ప్రధాన ప్రత్యర్థి రాష్ట్ర సాధన మంత్రి శ్రీ గోపాల్ దాస్ బుజాలాల్. తరువాత 1969లో కాంగ్రెస్ చీలిక అంతరం, కాంగ్రెస్‌లో చేరారు. అయన శ్రీ మెనోన్‌పై 31 మే ఓట్లు తేడాలో ఓడిపోయారు.

—:o:—

మొరార్జీపై 3వ సారి చౌహాన్ పోటీ

మీరట్, ఫిబ్రవరి 10: మీరట్ లోకసభ నుంచి మొరార్జీ దేశాయ్ పై కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జగ్జీవన్ రామ్ తో ఈ నియోజకవర్గంలో పోటీపడ్డ అభ్యర్థిగా శ్రీ మొరార్జీ దేశాయ్ పోటీచేయనున్నారని ఆయన సూచించారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ చౌహాన్ పోటీ చేయడం ఖరారు కాలేదు.

1962లో సి. పి. ఐ. అభ్యర్థిగా పోటీ చేసిన చౌహాన్ 1967 ఎన్నికలలో ఆయన 99 మంది పోటీ పడ్డారు. అభ్యర్థులు పోటీచేశారు. అందులో 1967 ఎన్నికలలో ఆయన 116 మంది పోటీ చేశారు. అభ్యర్థి ఆయనకు 2వ స్థానం వచ్చింది.

1972 లోకసభ్యుడుగా శ్రీ చౌహాన్ మీరట్ నుంచి ఒక స్వతంత్ర సభ్యుడిగా కాంగ్రెస్ టికెట్‌పై ఎన్నికయ్యారు. ఆ తర్వాత అయన తన నియోజకవర్గాన్ని గ్రామీణ ప్రాంతంలోని బాగ్పత్ కూడ్చి మార్చారు. 1975లో అయన ఇక్కడినుంచి కాంగ్రెస్ తరపున పోటీచేశారు కాని మరో నాయకుడు ఓడించారు.

1971 లోకసభ ఎన్నికలలో శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రధాన ప్రత్యర్థి రాష్ట్ర సాధన మంత్రి శ్రీ గోపాల్ దాస్ బుజాలాల్. తరువాత 1969లో కాంగ్రెస్ చీలిక అంతరం, కాంగ్రెస్‌లో చేరారు. అయన శ్రీ మొరార్జీపై 31 మే ఓట్లు తేడాలో ఓడిపోయారు.

—:o:—

బొంబాయి టెస్టు: యం. సి. సి. జట్టు

బొంబాయి, ఫిబ్రవరి 10 : భారత—ఇంగ్లండు ఒప్పందం మధ్య రేపటినుంచి ఇక్కడ ప్రారంభం కావున్న అయిదవ క్రికెట్ టెస్టులో పాల్గొనే ఎం.సి. సి. జట్టు గ్రేగ్ (కెప్టెన్) బ్రయర్లీ, ఎమిస్, స్నోబర్, జాన్, రేసన్, హోల్డ్, లంబార్, టాంబ్రిడ్జ్, ఆండర్‌వుడ్, విల్లిస్ 12 మంది పాల్గొన్నారు.

అత్యవసర పరిస్థితి సడలింపు తర్వాత పరిణామాలు: ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ప్రజాస్వామ్యానికి ఇబ్బందులు కలిగించే పనులు ఎవరూ చేయకుండా చూస్తుంటే మాత్రమే ప్రజాస్వామ్యం పని చేయగలదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

అత్యవసర పరిస్థితిని చెప్పుకోదగినంత మేరకు సవరించడంలో, ప్రజాస్వామ్యాలు అప్పుడే భంగం కాలిపోతున్నదని, దేని వలనకంగా కొన్ని మార్పులు జరిగి పెరిగాయనీ, అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలని కొందరు కోరుతున్నారనీ అయన అన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయ అధ్యాపకుల సంఘం ప్రతినిధివర్గం ఈ సంఘం రాష్ట్రాధ్యక్షుడు శ్రీ దేవేంద్రకుమార్ నాయకత్వాన నేడు ప్రధాని గాంధిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. ఈ లోపు పలు రంగాలకు చెందిన ప్రజలు ప్రధానిని అయన నివాస భవనం వద్ద కలుసుకొని తమ మద్దతును తెలియజేశారు.

అత్యవసర పరిస్థితిని ప్రకటించే సమయంలో ఉన్న పరిస్థితి జాతి సమైక్యతకు తీవ్రమైన ముప్పు వాటిల్లే ఉన్నదనీ అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి కృషి చేయవలసినదిగా అధ్యాపకులను, ఇతర మేధావులకు ప్రధాని విజ్ఞప్తి చేశారు.

ప్రతినిధివర్గం ప్రధానికి తమ మద్దతును తెలియజేస్తూ సిద్ధాంతరహితమైన పొత్తులు వల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు వస్తుందనీ, ఆ పొత్తులవల్ల సుస్థిర ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఎంతమాత్రం లేదని చెప్పారు.

ఢిల్లీ పాలన వ్యవస్థ ఉద్యోగుల సమస్యా ప్రతినిధులు, జగజంలోని 21 కార్మిక సంఘాల ప్రతినిధులు ప్రధానిని కలిసి తమ మద్దతును తెలియజేశారు. ఈ కార్మిక సంఘాలలో డి. టి. సి. కేబర్ యూనియన్ ఢిల్లీ రాష్ట్ర విద్యుచ్ఛక్తి కార్మికుల సంఘం, ఢిల్లీ మునిసిపల్ కరువారి యూనియన్, ఢిల్లీ కార్మిక సంఘాల సమాఖ్య, మునిసిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయుల సంఘం మొదలయినవి ఉన్నాయి.

—:o:—

తమిళనాడులో బి.ఎల్.డి త్యాగం

మద్రాసు, ఫిబ్రవరి 10 : తమిళనాడులో లోకసభ స్థానాలు ఎన్నిక విషయంలో, నీల్గిరీస్, కోయంబుత్తూర్, పుదుకోట్టై, ద్రావిడమున్నేత్ర కజగం డి. ఎం. కె. ప్రధాన పార్టీలకు బద్ధవైరం కుదురుటకు పిలుచేసేందుకుగాను, తమిళనాడు రాష్ట్ర నీల్గిరీస్ కోయంబుత్తూరు జిల్లాలోని కొత్తగిరి [క్లైయిడు] నియోజకవర్గాన్ని భారతీయ లోక్‌దళ్ ప్రకటించింది.

ఈ విషయం నేడిక్కడ తమిళనాడు బి.ఎల్.డి.అధ్యక్షుడు డా.కె.కె.ఎస్ పత్రికల వారికోసం ప్రకటన చేస్తూ బి. ఎల్. డి., జనతాపక్షం, స్వతంత్ర పంచే పార్టీలు తమ సీట్ల సర్దుబాటు చేయటం అనే సమస్య అన్నంతగా వున్నందున జనతాపార్టీ డి. ఎం. కె. మధ్య ఒప్పందం కుదరటం కష్టసాధ్యంలోనూ ఉన్నదనీ, ప్రస్తుత పరిస్థితి లోనూ ఒక్కటి మాత్రం నైజాన్నదని తెలియవేశారు.

—:o:—

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ఢిల్లీ ఎన్నికల్లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కిశోర్‌చంద్ర మరి అయిదు పదవి పంచి పార్టీకి రాజీనామా చేశారు.

ఎన్నికల సందర్భంగా ప్రశాంతత: ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10 : ఎన్నికల ప్రచారం జరుగుతున్నంత సేపటికీ ప్రజలు, ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు దౌర్జన్యం చేయరాని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విజ్ఞప్తి చేశారు.

నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ లో ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్త జరిపిన సమావేశంలో ప్రసంగిస్తూ, పోలీసు అధ్యక్షుల పేరు మీదుగా ఇటీవల పలువురు ఎస్. పి. ఎస్. అధ్యక్షులు, కార్యకర్తలు అయిన ముప్పుగా నిర్బంధాలు విధించబడుతున్నాయని ఆరోపించారు.

ఇటీవల పి. ఎస్. ఎస్. అధ్యక్షులు కూడా ప్రసంగించారు. ఇటీవలి కాలంలో కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు అయిన ముప్పుగా నిర్బంధాలు విధించబడుతున్నాయని ఆరోపించారు.

పి. వి. ఎస్. అధ్యక్షులు శ్రీ రాజేశ్వర్ మీద కాంగ్రెస్ అధ్యక్షులు సంత్రులు, రౌడీలు కాంగ్రెస్ అధ్యక్షులు దాడులు జరిపారు. నిర్బంధాలు శ్రీ వెంకటరావు పి. వి. ఎస్. అధ్యక్షులు పి. వి. ఎస్. ఈ విషయం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. వి. సుబ్బయ్య పత్రికా కార్యక్రమాలను అధ్యక్షుడు శ్రీ వెంకటరావు పి. వి. ఎస్. అధ్యక్షులు పి. వి. ఎస్. ఈ విషయం చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థుల విజయం సాధ్యమని, అభ్యర్థుల ఎంపికలో వ్యక్తపరుచుకున్న అభిప్రాయాలు, వ్యక్తపరుచుకున్న అభిప్రాయాలు.

నేటితో ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు ఖాయం చేయడం ప్రధానమైన కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విజ్ఞప్తి చేశారు.

"కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల అభ్యర్థుల ప్రచారం చేయడం. ఎన్నికలకు కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేయడం. ఎన్నికల ప్రచారం చేయడం. ఎన్నికల ప్రచారం చేయడం.


6 వ, వారం
పల్లెసీమ పరిధుల్లో మనసును పరవశింపజేసే, నవరస భరితమైన నవ్యకళాసృష్టి
శ్రీదేవి ఆర్ట్ పిక్చర్స్
పల్లెసీమ
కథ-స్క్రీన్ప్లే-దర్శకత్వం
పి.చంద్రశేఖరరెడ్డి B.A.
నిర్మాతలు
పి.బలరామ రెడ్డి
యస్.పరంధామ రెడ్డి B.A.B.L.
సంగీతం: కె.వి.మహాదేవన్
మాటలు: మోదుమూరి జాన్సన్ B.A.B.L.
ANNAPURNA
అన్నపూర్ణ విడుదల


రిషికపూర్
రంజీతా
డేనీ in
నేటి బ్రహ్మాండమైన విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం.....
విజయవాడ...శేషమహాల్ A.C.
వైజాగ్.....గీత A.C.
H.S.రవికి అపూర్వ సృష్టి.....
అత్యధిక ధన వ్యయంతో నిర్మించిన మరపురాని మధుర ప్రేమగాథ!
లైలా-మజ్నూ
సంగీతం
మదన్ మోహన్
జయదేవ్
విడుదల:
శ్రీ సిటీలింక్స్
అర్జ్‌మన్ కలర్
VEEKAY


గంగాధర
వినువీధుల్లో
ఎగిరే విహంగంలా
చలనచిత్ర ప్రపంచంలో
ఉన్నత ప్రమాణాలు
సృష్టిస్తూ నడిస్తున్న చిత్రం
నవ్ రోజు
నవయుగ
చింతారామకృష్ణారెడ్డి సమర్పించు గీతాకృష్ణా కంబైన్స్
సిరిసిరిమువ్వ
అర్జ్‌మన్ కలర్
దర్శకత్వం: కె.విశ్వనాథ్ B.Sc
VEEKAY
సంగీతం: కె.వి.మహాదేవన్ ఫొటోగ్రఫీ: వి.యస్.ఆర్.స్వామి నిర్మాతలు: కర్రి లక్ష్మారెడ్డి, యస్.భాస్కరరెడ్డి, యు.చినవీరాజు నిర్మాణపర్యవేక్షణ: ఏడిద నాగేశ్వరరావు
* నెల్లూరు: శ్రీ కామాక్షి ఎంటర్ ప్రైజెస్, (నవయుగ ద్వారా), * రాయలసీమ: నటేష్ ఫిలిం ఏజెన్సీ, జి, గుంతకల్లు, * తెలంగాణా: గీతా ఫిలిమ్స్ (నవయుగ ద్వారా)